RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 216 శుక్రవారం 29 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-



# రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌ను ఇంటికి పంపించాలి



**ఆంధ్ర ప్రగతి/అనంతపురం, మార్చి 28:** రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ను ఇంటికి పంపించే సమయం ఆసన్నమయ్యిందని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేం దుకు కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వానికి ఏడు ప్రశ్నలకు సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హెూదా , సీపీఎస్ రద్దు, మద్య నిషేదం, ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ కరెంటు చార్జీల తగ్గింపు, పోలవరం పూర్తి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అవినీతిపరులు, అసమర్ధత ముఖ్యమంత్రి ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొచ్చే బాధ్యత టీడీపీ

వివరాలు 2లో


# చంద్రబాబుకు ఓటేస్తే రాష్ట్రం పదేళ్లు వెనక్కి పోతుంది: సీఎం జగన్

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల జిల్లా, మార్చి 28:** ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ అధినేత జగన్.. ఇవాళ నంద్యాల జిల్లాలో పర్యటించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన భారీ సభలో జగన్ ప్రసగించారు. చంద్రబాబుకు ఓటేస్తే పదేళ్లు వెనక్కిపోతాం. ఎవరి పాలనలో మంచి జరిగిందో మీరే ఆలోచించండి. ఈ ఎన్నికల్లో మీ కుటుంబ భవిష్యత్ ఆధారపడి ఉందని సీఎం జగన్ నంద్యాలలో ప్రజలను హెచ్చరించారు. ఈ ఎన్నికలు బాబుకు చివరి ఎన్నికలు కావాలన్నారు. ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించాం. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ ఇస్తున్నాం. లంచాలు, వివక్ష లేకుండా పాలన అందిస్తున్నాం. నాడు–నేడుతో ప్రభుత్వ స్కూళ్ల రుపురేఖలు మార్చాం. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. తాను ఒంటరిగా ఎన్నికలు వెళు న్నానని.. తనను ఓడించేందుకు తోడేళ్లన్నీ ఏకమయ్యాయని వ్యాఖ్యానించారు. ఈ పొత్తుకు కాంగ్రెస్ కూడా తోడయ్యిందని ఎద్దేవా చేశారు. కుట్రలు, కుతంత్రాలు ఎదుర్కొనేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని సీఎం జగన్ పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డబుల్ సెంచరీ కొట్టేలా ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. మోసాల చంద్రబాబు ఇవే చివరి ఎన్నికలు కావాలన్నారు. మూడు రాజధానులు, కొత్తగా రాష్ట్రంలో మరో 13 జిల్లాలను ఏర్పాటు చేశామని తెలిపారు. చంద్రబాబు14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని.. తాను చేసినన్ని అభివృద్ధి పనులు ఎందుకు

వివరాలు 2లో

# ఎన్నికల వేల అచ్చం నాయుడుకు హైకోర్టులో భారీ ఊరట..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 28:** ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నవేళ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. గతంలో ఏపీ సీఐడీ నమోదు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ స్కాం కేసులో తనపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఇవాళ కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికల్లో స్వేచ్ఛగా పనిచేసుకునేందుకు ఆయనకు అవకాశం లభించింది. సీఐడీ నమోదు చేసిన స్కిల్ కేసులో తనను అరెస్టు చేయొచ్చనే ఉద్దేశంతో అచ్చెన్నాయుడు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత ఇవాళ కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో అచ్చెన్నాయుడుపై ఎలాంటి దూకుడు చర్యలొద్దని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో అదనపు సమాచారం సమర్పించేందుకు సీఐడీ ఏప్రిల్ 2 వరకూ గడువు కోరడంతో అప్పటివరకూ ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. స్కిల్ కేసులో ఇప్పటికే చంద్రబాబుతో పాటు పలువురు అరెస్టు అయ్యారు. అనంతరం హైకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది. సెక్షన్ 17ఏ చెల్లుబాటుపై సుప్రీంకోర్టులో తీర్పు కూడా పెండింగ్ లో ఉంది. ఈ నేపథ్యంలో స్కిల్ కేసులో తదుపరి చర్యల విషయంలో న్యాయస్థానాలు కూడా ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే స్కిల్ కేసులో చంద్రబాబు సహా ఇతర నిందితులకూ బెయిల్స్ లభించాయి. ఇప్పుడు అచ్చెన్నాయుడికీ ఎన్నికల వేళ ముందస్తు బెయిల్ లభిస్తే పూర్తిగా ఊరట లభించినట్లే భావించవచ్చు.



# హంతకులకు ఓటేయొద్దని వైయస్ సునీత పిలుపు..!



**ఆంధ్ర ప్రగతి/హైదరాబాద్, మార్చి 28:** హంతకులకు ఓటు వేయవద్దని మాజీ మంత్రి వివేకా కుమార్తె సునీత మరోమారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ హైకోర్టు వద్ద గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఎన్నికల వేళ మరోసారి మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య వ్యవహారం తెరపైకి వస్తోంది. ఐదేళ్లుగా అధికారంలో ఉన్నా వివేకా హత్యను కొలిక్కి తీసుకురాలేకపోయారని విమర్శలు ఎదుర్కొంటున్న సీఎం వైఎస్ జగన్ నిన్న ప్రొద్దుటూరులో చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. ముఖ్యంగా వివేకా హత్యలో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డిని పక్కనే పెట్టుకుని ప్రచారం చేస్తూ వివేకా హంతకులు బయటే తిరుగుతున్నారంటూ జగన్ చేసిన ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. జగన్ కామెంట్స్ పై ఇవాళ ఆయన సోదరి, వివేకా కుమార్తె సునీతారెడ్డి స్పందించారు. తెలంగాణ హైకోర్టులో దస్తగిరి పిటిషన్ పై విచారణ సందర్భంగా హాజరైన ఆమె.. బంధుత్వాలకు అర్థం తెలుసా అంటూ ప్రశ్నించారు. చిన్నాన్న అంటే నాన్నతో సమానమని, చిన్నాన్న చనిపోతే చావు వెనక కుట్ర నిర్ధారించలేదని ఆమె ఆరోపించారు. చిన్నాన్న కుమార్తె పైనే నిందలు వేయడం న్యాయమా అని జగన్ వ్యాఖ్యలను ఆక్షేపించారు. ?మీ చెల్లి కోర్టుల చుట్టూ తిరుగుతుంటే అన్నగా మీ బాధ్యత ఏంటని జగన్ ను ప్రశ్నించారు. నాపైనే కేసులు పెట్టడం ఏమైనా న్యాయమా అని అడిగారు. చిన్నాన్న చనిపోయి ఐదేళ్లు గడిచిందని, ఐదేళ్లుగా మీ ప్రభుత్వమే ఉన్నా ఏం చేశారని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నట్లు మీరు మాట్లాడటం సరికాదంటూ చురకలు అంటించారు. మీరు చేయాల్సిన పని సరిగా చేయనందునే బయటకు రావాల్సి వచ్చిందన్నారు. తాను చెప్పేదంతా నిజమని, నాలాగే జగన్ చెప్పగలుగుతారా అని సునీత అడిగారు. ?వివేకాను ఎవరు చంపారో దేవుడికి తెలుసని జగన్ అంటున్నారని, ?వివేకాను హత్య చేసిన వారికి రక్షణ కల్పిస్తున్నారని సునీత ఆరోపించారు. ?హత్య చేసిన వ్యక్తి ఎవరు చంపించారో స్పష్టంగా చెబుతున్నారని, ?నిందితుల వెనక వైఎస్ అవినాష్, భాస్కర్ రెడ్డి ఉన్నారని చెబుతున్నారని సునీత గుర్తుచేశారు. ?మీ ప్రభుత్వం ఉండి కూడా నిందితులకు భద్రత కల్పిస్తున్నారని సునీత ఆక్షేపించారు. గతంలో మీరే సీబీఐ విచారణ కోరారని, ఇప్పుడు మీరే వద్దన్నారని గుర్తుచేశారు. మీ పేరు బయటకు వస్తుందని సీబీఐ విచారణ కోరట్లేదా అని జగన్‌ను ఆమె ప్రశ్నించారు. నిందితుడిని పక్కన పెట్టుకుని ఓటు వేయాలని కోరుతున్నా రంటూ సునీత ఆరోపించారు. ?నిందితుడని సీబీఐ చెబుతున్నా ఓటు వేయాలని కోరుతున్నారని ఆక్షేపించారు. మీ చిన్నాన్నను చంపించిన వ్యక్తికి ఓటు కోరడం తప్పుగా అనిపించట్లేదా అని జగన్ ను అడిగారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నా కూడా చిన్నాన్న గుర్తురాలేదని, ఎన్నికలు రాగానే ఇప్పుడు చిన్నాన్న గుర్తుకు వచ్చారన్నారు. సానుభూతి కోసమే ఎన్నికల వేళ చిన్నాన్నను తెరపైకి తెస్తున్నారన్నారు. తాను పోరాడేది న్యాయం కోసమని, మీరు పోరాడేది పదవుల కోసమని జగన్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ?హంతకులకు ఓటు వేయవద్దని ప్రజలను ఆమె కోరారు.

# ఏపీకి ముగ్గురు ఎన్నికల పరిశీలకుల నియామకం




**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 28:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీకి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. స్పెషల్ జనరల్ అబ్జర్వర్ గా రిటైర్డ్ ఐఏఎస్ రామ్ మోహన్ మిశ్రా, స్పెషల్ పోలీస్ అబ్జర్వర్గా రిటైర్డ్ ఐపీఎస్ దీపక్ మిశ్రా, స్పెషల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్గా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి నీనా నిగమ్ నియమితులయ్యారు. వచ్చే వారం నుంచి ప్రత్యేక ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో ఉన్న వివిధ పార్టీల అభ్యర్థులపై నిఘా పెట్టనున్నారు. అనుమానం వచ్చిన వారిపై పరిశీలకులు పరిశీలించనున్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు పరిశీలకులు.

# 30న వారాహి విజయభేరి ప్రారంభం

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 28:** జనసేనా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం ఖరారైంది. మార్చి 30 నుంచి ఆయన ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఈ ప్రచారానికి 'వారాహి విజయభేరి' అని పేరు పెట్టారు. తాను అసెంబ్లీకి పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచి పవన్ తన వారాహి విజయభేరి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. 30న సాయంత్రం 4 గంటలకు చేబ్రోలు రామాలయం సెంటర్ లో తొలి సభ ప్రారంభం కానుంది అని తెలిపారు. ఈ ఎన్నికల్లో జన సేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది.



# చంద్రబాబుకు ఓటేస్తే రాష్ట్రం పదేళ్లు వెనక్కి పోతుంది: సీఎం జగన్

(మొదటి పేజీ తరువాయి)

చేయలేకపోయారని ప్రశ్నించారు. చంద్రబాబు పేరు చెబితే వ్యవసాయం దండగన్న వ్యాఖ్యలు గుర్తు కొస్తాయని ఎద్దేవా చేశారు. 2019లో ఇచ్చిన ఎన్నికల హామీలు 99 శాతం అమలు చేశామని జగన్ పేర్కొన్నారు.నారా వారి పాలన రాకుండా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా నంద్యాల బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. గతంలో చంద్రబాబు, అబద్ధాలు, మోసాలు చూశాం. బాబు కూటమిని ఓడించేందుకు మీరంతా సిద్ధమా?. చంద్రబాబు జిత్తుల మారి, పొత్తులమారి.. నరకాసురుడు, రావణుడు, దుర్యోధనుడు కలిశారన్నారు. నారా వారి పాలన మళ్లీ ఒప్పుకోమని ఏపీ ప్రజలు చెబుతున్నారు. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనపై అందరితోనూ చర్చించండి. ఇటు వైపు నేను ఒక్కడ్నే..అటు వైపు బాబు, దత్తపుత్రుడు, బీజేపీ, పరోక్షంగా కాంగ్రెస్. జగన్ను ఎదుర్కొనేందుకు ఇంతమంది తోడేళ్లు ఏకమయ్యారు. ఐదేళ్ల పాలనలో ఎన్నో మార్పులు తీసుకువచ్చాం. నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడి అందించాం. 175కు 175 అసెంబ్లీ స్థానాలు.. 25కు 25 ఎంపీ స్థానాలు సాధించేందుకు ప్రజలు సిద్ధం. ఐదేళ్ల ఇంటింటి ప్రగతిని వచ్చే ఐదేళ్లుకూడా ముందుకు తీసుకెళ్తాం. 2 లక్షల 77వేల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశాం. 80 శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకే ఇచ్చాం. ఈ ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తాయి" అని సీఎం జగన్ పేర్కొన్నారు."చంద్రబాబు పేరు చెప్తే కరువు గుర్తుకొస్తుంది. బషీర్బాగ్లో రైతులపై కాల్పులు గుర్తుకొస్తాయి. గతంలో చంద్రబాబు రైతుల రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25వేల డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా?. నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. సింగపూర్ను మించి అభివృద్ధి చేస్తాన్నాడు.. చేశాడా?. 3 సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేయలేదు? మళ్లీ మరోసారి మోసం చేసేందుకు బాబు అండ్కో వస్తుంది. కొత్త రంగులు, కొత్త మోసాలతో బాబు మేనిఫెస్టో ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు అండ్కో పని దోచుకోవడం, పంచుకోవడమే" అంటూ సీఎం జగన్ మండిపడ్డారు.

# రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ను ఇంటికి పంపించాలి


(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటుందని అన్నారు.గురువారం రాప్తాడులో యాత్ర సాగించిన టీడీపీ అధినేత.. వైసీపీ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. సీఎం వైఎస్ జగన్ పాలనకు ఇక 46 రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. ఆ తర్వాత వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.2019 ఎన్నికల సమయంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇచ్చిన హామీలను చంద్రబాబు ప్రస్తావించారు. 90 శాతం హామీలను అమలు చేశామని జగన్ చెప్పుకుంటున్నారు కానీ.. తాను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ సవాల్ విసిరారు. ప్రత్యేక హెూదా, మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు , ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, విద్యుత్ ఛార్జీల తగ్గింపు, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం.. ఈ ఏడు హామీల సంగతేంటని జగన్ ను చంద్రబాబు ప్రశ్నించారు.హామీలన్నీ అమలు చేయకపోతే 2024 ఎన్నికల్లో ఓట్లు అడగనని జగన్ చెప్పారని చంద్రబాబు గుర్తు చేశారు. కానీ ఆ ఏడు హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. హామీలను గోదావరిలో ముంచేశారని మండిపడ్డారు. కరెంట్ ఛార్జీలు పెంచుకుంటూ పోతున్నారని జగన్ పై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. ప్రతి ఇంటికి నెలకు రూ. 500 అదనంగా కరెంట్ బిల్లు వస్తోందన్నారు. అంతకుముందు ఐదేళ్ల టీడీపీ హయాంలో కరెంట్ ఛార్జీలు ఒక్కసారి కూడా పెంచలేదని గుర్తు చేశారు. జగన్ హయాంలో 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. మోటర్లకు మీటర్లు బిగించి రైతులకు ఉరితాడు వేశారని మండిపడ్డారు. టీడీపీ ప్రజాగళం సూపర్ హిట్ అయ్యిందని చంద్రబాబు అన్నారు. జగన్ సిద్ధం సభలు మాత్రం అట్టర్ ఫ్లాప్ షో గా మారాయని విమర్శించారు. డబ్బులు ఇచ్చి బిర్యానీలు పెట్టినా వైసీపీ సభలకు జనం రావట్లేదని సెటైర్లు వేశారు.వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టినా, బెదిరించినా ఎవరూ భయపడవద్దని ప్రజలకు టీడీపీ అధినేత చంద్రబాబు ధైర్యం చెప్పారు. జగన్ను గద్దె దించడమే అందిరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. విధ్వంసంతో రాష్ట్రాన్ని జగన్ లూటీ చేశారని ఆరోపించారు.

# టీడీపీ కూటమి గెలిస్తేనే భవిష్యత్తు

- 20, 21వ వార్డు శంఖారావంలో గౌరు చరిత

**ఆంధ్ర ప్రగతి/కల్లూరు, మార్చి 27:** రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలిస్తేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని పాణ్యం టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే గౌరుచరిత అన్నారు. బుధవారం 20వ వార్డు సిండికేట్ బ్యాంక్కాలనీ, 21వ వార్డు పరిధిలోని శివాజీ నగర్, మాధవన గర్లో ఆమె ప్రజల సమస్యలను తెలుసుకుని శంఖారావం, సూపర్సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. గౌరు దంప తులు మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబుతోనే రాష్ట్రంలో అభివృ ద్ధి, సంక్షేమం సాధ్యమని స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి టీడీపీని గెలిపించాలని గౌరు దంపతులు పిలుపునిచ్చారు. కర్నూలు మార్కె ట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, వార్డు ఇన్చార్జి ప్రభాకర్యాదవ్, బ్రాహ్మ ణపల్లె నాగిరెడ్డి, జనసేన నాయకుడు ప్రవీణ్, పల్లె రఘునాథ్రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, మాంద్ర నరేంద్రా రెడ్డి, వంగాల జనార్ధన్రెడ్డి, మాజీ ప్రభుత్వ న్యాయవాది నాగముని, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ చైర్మన్ శ్రీరాములు, అయ్యస్వామి, జగదీష్, జనసేన నాయకులు ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.



### చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: గౌరు జనార్ధన్రెడ్డి

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరుచరిత తనయుడు గౌరు జనార్ధన్రెడ్డి అన్నారు. బుధవారం 31వ వార్డు షరీన్నగర్లో ఇం టింటికీ తిరిగి టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి శైలజాయాదవ్, గోపి, లోకేష్, పురుషోత్తంరెడ్డి, ఎరుకలి వెంకటేశ్వర్లు, ఏసు, ఆదం పాల్గొన్నారు.

# ప్రచార అనుమతులను సరళంగా ఇవ్వాలి

**ఆంధ్ర ప్రగతి/మదనపల్లె టౌన, మార్చి 28:** ఎన్నికల ప్రచారాలు, సభలు, సమావేశాలు, ప్రచార వాహనాల అను మతుల విషయంలో రిటర్నింగ్ అధికారి సర ళంగా ఇవ్వాలని వివిధ రాజకీయ పార్టీల నాయకు లు కోరారు. గురువారం స్థానిక సబ్కలెక్టరేట్లో మదనపల్లె అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హరిప్రసాద్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రచార అను మతుల విషయమై జిల్లా కలెక్టర్, ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ తామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటరు జాబితాలో వారి పేర్లను సరిచూసుకోవాని, ఏదైనా తప్పొప్పులు వుంటే ఏప్రిల్ 1వ తేదీ లోపు సవరించుకోవాలన్నారు. అలాగే ఏప్రిల్ 1వ తేదికి 18 ఏళ్ల వారందరు ఓటుహక్కు పొందవచ్చన్నారు. సమావేశంలో తహసీల్దార్ రమాదేవి, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగాలు అడిగితే గంజాయి ఇస్తున్నారు

**ఆంధ్ర ప్రగతి/గుంటూరు,మార్చి 28:** తెనాలిలో టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనసేన తెనాలి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే గంజాయి ఇస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో పట్టిసీమ పూర్తి చేయడంతో ఈ ప్రాంతానికి సాగు నీరు ందుతోందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం 50 ఏళ్ళు వెనక్కు పోయిందని పెమ్మసాని విమర్శించారు. మరోసారి తప్పు జరిగితే ఈ రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరన్నారు.



## శ్రీశైలం ఆలయంలో సామూహిక అభిషేకాలు రద్దు..



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,మార్చి 28:** శ్రీశైలం ఆలయంలో స్వామివారి గర్భాలయ సామూహిక అభిషేకాలను దేవస్థానం తాత్కాలికంగా రద్దు చేసింది. అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు కూడా రద్దు చేశారు. ఏప్రిల్ 6 నుంచి 10 వరకు శ్రీశైలంలో ఉగాది మహెూత్సవాలు జరగనున్నాయి. ఉగాది మహెూత్సవాల సందర్భంగా శ్రీశైలం ఆలయంలో స్వామి అమ్మవార్ల అభిషేకాలు.. కుంకుమార్చన పూజలు నేటి నుంచే నిలిపివేశారు. శ్రీశైలం దేవస్థానం వెబ్సైట్లో ఆన్ లైన్ సేవా టికెట్లు స్వామి అమ్మవార్ల గర్భాలయ అభిషేకాలు.. సామూహిక అభిషేకాల టికెట్లు ఆన్ లైన్లో లేకపోవడంతో భక్తులు అయోమయానికి గురవుతున్నారు.

### జగన్ ఇలాకాలో జనం రివర్స్

ముందస్తుగా స్వామివారి గర్భాలయ అభిషేకాలు నిలుపుదల చేస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించకపోవడమే గందరగోళానికి దారితీసింది. ఇవాళ్టి నుంచి స్వామివారి విఐపి బ్రేక్ దర్శనాలు.. స్వామివారి గర్భాలయ స్పర్శ దర్శనాలకు విడతలవారీగా భక్తులను అనుమతించనున్నారు. రోజుకు నాలుగు విడతలుగా ఏప్రిల్ 5 వరకు భక్తులకు అనుమతి లభించనుంది. ఏప్రిల్ 6 నుంచి 10 వరకు శ్రీశైలం ఆలయంలో స్వామివారి స్పర్శ దర్శనాలు.. విఐపి బ్రేక్ దర్శనాలు కూడా దేవస్థానం రద్దు చేసింది. భక్తులందరికీ అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి లభించనుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా స్వామివారి దర్శనం వేళల్లో దేవస్థానం మార్పులు చేసింది.

## వైసీపీకి ఓటేస్తే విధ్వంసమే.. ఆనం సంచలన కామెంట్స్..



**ఆంధ్ర ప్రగతి/నెల్లూరు, మార్చి 28:** ఆత్మకూరు నియోజకవర్గంలో నేటి నుంచి ప్రజాగళం కార్యక్రమం ప్రారంభమవుతుందని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇవాళ సాయంత్రం 4 గంటలకు ఏఎస్ పేటలో జరగబోయే బహిరంగ సభలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ ఎత్తున చేరికలు ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు ఆనం. టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆరోపించారు. ప్రజా దర్బారు భవనం కూల్చివేతతో వైసీపీ పాలన ప్రారంభమైందని విమర్శించారు.

### అంతా దుర్మార్గపు పాలన..

ప్రకృతి విపత్తుల నుంచి నుండి కాపాడే సంగం కొండని మాయం చేశారని వైసీపీ ప్రభుత్వంపై ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రభుత్వ తీరుపై ఎదురు తిరిగిన వారిపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. వైసీపి పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదన్నారు. గడిచిన 10 ఏళ్లలో ఆత్మకూరు నియోజకవర్గం మేకపాటి ఆధీనంలో ఉన్నప్పటికీ వారు చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆనం విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే విధ్వంసానికి ఓటు వేసినట్లేనని అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే టీడీపిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. నిధుల లేక నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ భూసేకరణ పనులు పూర్తిగా ఆగిపోయాయని అన్నారు.

## టీడీపీ నాయకుడి ఇంట్లో ఐటీ తనిఖీలు

**ఆంధ్ర ప్రగతి/తిరుపతి, మార్చి 28 :** టీడీపీ నాయకుడు కోడూరు బాలసుబ్రహ్మణ్యం ఇంటిలో బుధవారం సాయంత్రం ఆదాయ పన్ను అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో ఎలాంటి నగదు, రికార్డులు దొరకలేదని సమాచారం. తిరుపతి నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఆయన ప్రయత్నాలు చేసిన నేపథ్యంలో ఆదాయ పన్ను శాఖ తనిఖీలు జరగడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన తండ్రి కాలం నుంచి రాజకీయాల్లో ఉన్నామని, ఏదైనా ఉంటే ప్రజాక్షేత్రంలో చూసుకోవాలి కానీ, ఇలాంటి దాడులు తనను భయపెట్టలేవన్నారు. ఇంట్లో ఆడవాళ్లున్నారన్న విషయం కూడా మరచి 15మంది అధికారులు ఒక్కసారిగా ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేయడం బాధాకరమన్నారు.

## నందమూరి నగర్ వైసిపి నుంచి భారీగా టిడిపిలో చేరిన యువత





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 28:** నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్ 37వ వార్డు నుంచి నంద్యాల టిడిపి ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున, మాబు గుల్లి, మణికంఠ ఆధ్వర్యంలో నాజీర్, సమీర్, రజీఫ్, చోటు, ఖాదర్, రవి, గౌస్ తో పాటు 200 మంది యువకులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టిడిపిలో చేరారు. అనంతరం వారికి టిడిపి కండువా చేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఫరుక్ ఫిరోజ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లో ఉన్న పథకాలకు ఆకర్షితులై భారీ ఎత్తున యువత టిడిపిలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే మే లో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి సీఎం గా చంద్రబాబు నాయుడు ని చేసుకోవాలని అలాగే నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ ని ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో వలంటీర్




**ఆంధ్ర ప్రగతి/గోరంట్ల, మార్చి 28:** మండల పరిధిలోని బూదిలి పంచాయతీలోని గంగాదేవిపల్లిలో గురువారం నిర్వహించి వైసీపీ ఎన్నిక ప్రచారంలో గ్రామ వలంటీర్ బోయ రమేష్ పాల్గొన్నారు. మాజీ సర్పంచ బూదిలి శ్రీనివాసరెడ్డి , సర్పంచ రామాంజనేయులు ఆధ్వర్యంలో గంగాదేవి పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికెళ్లి ప్రచారం నిర్వహిస్తుండగా ఆ కార్యక్రమంలో సర్పంచతో పాటు వలంటీర్ బోయ రమేష్ పాల్గొన్నారు. ఈవిషయంపై గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలి

**- కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశం**

**ఆంధ్ర ప్రగతి/పాడేరు, మార్చి 28 :** సమాజానికి హానికారిగా వున్న మత్తుపదార్థాల రవాణాను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్.జవహర్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో అధికారులతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలని, ఇందులో భాగంగా మత్తు పదార్థాల రవాణాకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలన్నారు. అందుకు అవసరమైన చర్యలను పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో అధికారులు పటిష్ఠంగా చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాల రవాణా జరగకూడదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.విజయసునీత, ఎస్పీ తుహిన్‌సిన్హా, ఎస్ఈబీ విభాగం అధికారులు పాల్గొన్నారు.



# 24వ వార్డు నుంచి పెద్దఎత్తున టిడిపిలో చేరిన మహిళాలు





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 28:** నంద్యాల పట్టణం లోని 24వ వార్డు టిడిపి నాయకులు సాయిరాం రాయల్ ఆధ్వర్యంలో 300 మంది మహిళలు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఫరూక్ , ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో రోజురోజుకు వైసిపి గ్రాఫ్ పడిపోతుందని యువకులు విద్యార్థులు మహిళలు కార్మికులు కర్షకులు ప్రజలందరూ ఈ వైఎస్ఆర్సిపి పై విసుకు చెందుతున్నారని, వైఎస్ఆర్సిపికి రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలలో సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, 18 నుంచి 59 సంవత్సరాల్లోపు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయలు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారికి సంవత్సరానికి 15000 రూపాయలు, మహిళలు వారి వారి జిల్లాలో ఎక్కడ తిరిగిన ఉచిత బస్సు ప్రయాణం , రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఇలా ఎన్నో పథకాలకు ఆకర్షితులై ఈరోజు టిడిపిలో చేరడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. ఇలాగే తెలుగుదేశం పార్టీకి మెజారిటీ తీసుకుని వచ్చి సీఎంగా చంద్రబాబు నాయుడు ని నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, నంద్యాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయ గౌరీ యాదవ్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లులో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి భారీ షాక్..

**- హుస్సేనాపురం సర్పంచ్‌తో పాటు 100 కుటుంబాలు, గౌరు దంపతుల సమక్షంలో టీడీపీలో చెరిక...**

**ఆంధ్ర ప్రగతి/ఓర్వకల్లు, మార్చి 28:**పాణ్యం నియోజకర్గంఓర్వకల్లు మండలం హుస్సేనపురం గ్రామ సర్పంచ్ గోవర్ధనమ్మ భర్త మాజీ కాల్వ బుగ్గ దేవస్థానం చైర్మన్ పెద్ద స్వామి మరియు గ్రామ వైసీపీ ముఖ్య నాయకులు పసుపల శీను,జోన్నల సుబ్బయ్య,సంకలి విజయ్, మల్లాపురం వెంకటరమణ, నయామతుల్లా,జాకీర్, తో పాటు 100 కుటుంబాలు గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు మరియు టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది.వీరందరినీ గౌరు దంపతులు పసుపు కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు.గౌరు దంపతులు



మాట్లాడుతూ అందరూ తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని, వైసీపీ ప్రభుత్వం లో సర్పంచులకు నిధులు మంజురు చేయకపోవడం తో, గ్రామాలలో మౌలిక వసతులకు కూడా నిధులు ఇవ్వలేనీ దుస్తిది ఈ ప్రభుత్వంది అనీ,వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తామని గౌరు దంపతులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి,మండల నాయకులు నన్నురు విశ్వేశ్వర రెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, లక్ష్మీ కాంత రెడ్డి,కనమడకల సుధాకరయ్యా, కల్లూరు మండలం నాయకులు ప్రభాకర్ రెడ్డి,రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షులు శ్రీ రాములు,నాగరాజులు పాల్గొన్నారు.

# కోడ్‌ను పట్టించుకోరా...?

**ఆంధ్ర ప్రగతి/హిందూపుం, మార్చి 28 :** ఎన్నికల కోడ్ వచ్చి 12రోజులవు తోంది. అయినా కొన్నిచోట్ల పూర్తిస్థాయిలో అమలు కాలేదన్న విమర్శ లు వినిపిస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు రాజకీయ నాయకుల ఫొటోలు, పోస్టర్లు, హోర్డింగ్‌లు పబ్లిక్ ప్రదేశాల్లో ఉండకూడదని ఎన్నికల కమిషన ఆదేశాలు జారీచేసింది. అయినప్ప టికీ జిల్లా అధికారులు వాటిని అమలు చేయడంలో ని ర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. హిందూపురం నియోజక వర్గంలో పలుచోట్ల ఇప్పటికీ ముఖ్యమంత్రి ఫొటోలున్న స్టిక్కర్లు, వైసీపీ రంగులు ఉన్న భవనాలు దర్శనమిస్తున్నాయి. మరీ ముఖ్యంగా పల్లెల్లో అయితే జగన బొమ్మతో ఉన్న స్టిక్కర్లు ఎక్కడ చూసినా కనబడుతున్నాయి. ప్రతి పంచాయతీకి గ్రామ వార్డు సచివాలయం ఉన్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని బహిరంగంగానే ప్రజలు చర్చించుకుంటున్నారు. **గోరంట్ల:** మేజర్ పంచాయతీ పరిధిలోని సిరగంవాండ్లపల్లిలో నివాస గృహాలు, పశువుల పాకలపై వైసీపీ జెండాలు ఎరుగుతుండ డంతో గ్రామానికి ఎ న్నికల కోడ్ వర్తించా అంటూ పలువురు విమర్శస్తున్నారు. షెడ్యూల్ విడుదలై 12 రోజులు గడుస్తున్నా సంబంధి తాధికారులు ఏమి చేస్తున్నా రంటు న్నారు. ఇప్ప టి కైనా అధికారులు చర్యలు తీసు కోవా లని ఫొటోలు తీసి సోషల్ మీడియా ద్వారా కోరుతున్నారు.



# అరకులో బలంగా టీడీపీ

**- ఈ సీటును బీజేపీకి కేటాయించడంపై పునరాలోచన చేయాలి - టీడీపీ ఆరు మండలాల అధ్యక్షుల వెల్లడి**

**ఆంధ్ర ప్రగతి/అరకులోయ, మార్చి 28:** అరకు నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉందని, పార్టీ అభ్యర్థి దొన్నుదొర విజయం ఖాయమని నియోజకవర్గంలోని ఆ పార్టీకి చెందిన ఆరు మండలాల అధ్యక్షులు తెలిపారు. గురువారం వారు దొన్నుదొర నివాసంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బీజేపీ అధిష్ఠానం బుధవారం రాత్రి అరకులోయ అభ్యర్థిగా పాంగి రాజారావును ప్రకటించిన నేపథ్యంలో వీరంతా సమావేశమై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సమావేశంలో ముందుగా ముంచంగిపుట్టు, అనంతగిరి, హుకుంపేట మండలాల పార్టీ అధ్యక్షులు బలరాం, బుజ్జిబాబు, తులసీరావు విలేకరులతో మాట్లాడుతూ అరకులోయలో జరిగిన బహిరంగ సభలో పార్టీ అభ్యర్థిగా దొన్నుదొరను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్వయంగా ప్రకటించారన్నారు. దీంతో దొన్నుదొర, పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారని, ఓటర్లు పూర్తి మద్దతు తెలిపారన్నారు. అయితే బుధవారం రాత్రి బీజేపీ అభ్యర్థిగా పాంగి రాజారావును ఆ పార్టీ అధిష్ఠానం ప్రకటించడం బాధ కలిగించిందన్నారు. దీనిపై ఆ పార్టీ పునరాలోచన చేయాలన్నారు.

**పార్టీ నాయకులు, కార్యకర్తల నిర్ణయమే శిరోధార్యం**

పొత్తుల్లో భాగంగా అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా




తానే ఉన్నానని, మార్పుపై టీడీపీ అధిష్ఠానం నుంచి ఎటువంటి సమాచారం రాలేదని దొన్నుదొర తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భయందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఒకవేళ బీజేపీ అభ్యర్థిగా పాంగి రాజారావును కొనసాగిస్తే తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ నిర్ణయం తీసుకుంటే దాని మేరకు నడుచుకుంటానని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఆరు మండలాల సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ బెయిల్ రద్దు పై సుప్రీం కోర్టులో పిటిషన్.. ఏప్రిల్ 1న విచారణ..!

**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ, మార్చి 28**: ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటు చేసుకొంది. ఏప్రిల్ 1వ తేదీన వైసీపీ అధినేత, సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది.జగన్ బెయిల్‌ను రద్దు చేయాలంటూ నరసాపురం ఎంపీ రఘురామకృష్ణ రాజు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టనుంది. మరోవైపు జగన్ కేసుల విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ వేరొక పిటిషన్‌ను సైతం రఘురామకృష్ణ రాజు అత్యున్నత న్యాయస్థానంలో దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరుపుతామని జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. దీంతో ఈ 2



పిటిషన్లపై ఏప్రిల్ 1న విచారణ జరగనుంది.అయితే ఎన్నికల వేళ.. సీఎం వైయస్ జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ జరగనుండడం.. అనంతరం ధర్మాసనం తీసుకునే నిర్ణయంపై సర్వత్ర దృష్టి కేంద్రీకరించనుంది. అదీకాక వరుసగా రెండోసారి అధికారాన్ని దక్కించుకోవాలని జగన్ కలలు కంటున్న విషయం తెలిసిందే. ఇన్నాళ్లూ పరదాల చాటున తిరిగిన ఆయన ఎన్నికలు వచ్చే సరికి 'మేము సిద్ధం' పేరిట జనల్లోకి అడుగుపెట్టారు. మార్చి 27న ఇడుపులపాయ నుంచి ప్రచారం ప్రారంభించారు. ఈ యాత్ర 21 రోజుల పాటు సాగనుంది. అలాంటి పరిస్థితుల్లో జగన్ అక్రమాస్తుల కేసు అంశంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా తీసుకునే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# మార్చి 30న చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

**ఆంధ్ర ప్రగతి/పొద్దుటూరు, మార్చి 28:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పొద్దుటూరుకు ఈనెల 30వ తేదీన పర్యటన సందర్భంగా 28-3-2024 గురువారం సాయంత్రం ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజులు రెడ్డి అధ్యక్షతన జన సమీకరణ పైసన్నాహక సమావేశం జరిగింది. టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకునిగా ఏవిఆర్ ప్రసాద్ ప్రసంగించడం జరిగింది. చంద్రబాబు గారి పర్యటన విజయవంతం కోసం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ తో పాటు నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో నుంచి భారీగా జన సమీకరణ చేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునివ్వడం జరిగింది. టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని



కోరడం జరిగింది. టిడిపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని పిలుపునివ్వడం జరిగింది. టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శులు



ముక్తియార్,బచ్చల పుల్లయ్య, ఇవి సుధాకర్ రెడ్డి ఇంకా పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిరియాల నర్సరీల అభివృద్ధికి ఇదే అదును

- ప్రధాన మొక్కల నుంచి రన్నర్స్‌ను సేకరించుకోవాలి
- రైతులకు నూతన రకాలు పంపిణీ
- శాస్త్రవేత్త డాక్టర్ శివకుమార్

**ఆంధ్ర ప్రగతి/చింతపల్లి, మార్చి 28:** మిరియాల నర్సరీల అభివృద్ధికి ఇదే అదునని ఉద్యాన పరిశోధన శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. జిల్లాలో ఆదివాసీ రైతులు కాఫీతోటల్లో అంతర పంటగా మిరియాల సాగు చేపడుతున్నారు. పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 98 ఎకరాల్లో రైతులు మిరియాల పంటను సాగు చేస్తున్నారు. ఆదివాసీ రైతులను మిరియాల పంట ఆర్థికంగా ఆదుకుంటోంది. దీంతో ఐటీడీఏ, ఉద్యానశాఖ అధికారులు మిరియాల సాగును విస్తరింపజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఏజెన్సీలో ప్రధాన అంతర పంట అయిన మిరియాల సాగులో నర్సరీల అభివృద్ధికి ఏప్రిల్‌లో పలు రకాల యాజమాన్య పద్ధతులు చేపట్టాలని ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త తెలిపారు.



### నర్సరీ బ్యాగులు సిద్ధం చేసుకోవాలి

మిరియాల నాట్లు వేసుకోవాలని ఆశించిన రైతులు తొలుత నర్సరీ బ్యాగులను సిద్ధం చేసుకోవాలి. బ్యాగుల్లో నింపుకునేందుకు అవసరమైన మట్టి మిశ్రమాన్ని ఎర్ర మట్టి(మెత్తనిమట్టి), పశువులగెత్తం, ఇసుక 1:1:1 నిష్పత్తిలో(మూడూ సమపాళ్లలో) కలుపుకుని సిద్ధంచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని నర్సరీ బ్యాగుల్లో నింపుకోవాలి.

### రన్నర్స్ సేకరణ

మిరియా నర్సరీలను పెంపొందించుకునేందుకు ప్రధాన మొక్క నుంచి రన్నర్స్‌ను తీసుకోవాలి. మొక్క అడుగు భాగంలో భూమికి సమాంతరంగా వ్యాప్తిచెందిన రన్నర్స్‌ను తీసుకోవాలి. ఈ రన్నర్ ఇరువైపులా 10 సెంటీ మీటర్లు కత్తిరించి తొలగించుకోవాలి. రన్నర్‌ను రెండు కణుపులుండే విధంగా చిన్నకొమ్మలుగా కత్తిరించుకోవాలి. ఒక కణుపు నర్సరీ బ్యాగు లోపల వుండే విధంగా బ్యాగుల్లో నాటుకోవాలి. ఈ నర్సరీ బ్యాగుల్లో మొక్కల్లో 80 శాతం తేమ వుండే విధంగా నీటి తడులు పెట్టుకోవాలి. గాలి, వెలుతురు తగిలే విధంగా ఈ నర్సరీ బ్యాగులను నీడలో పెట్టుకోవాలి. 90 రోజులు తరువాత జూలై- ఆగస్టు మాసాల్లో నాట్లు వేసుకోవాలి.

### రెండు మొక్కలు చొప్పున నాట్లు

మిరియాల మొక్కలు నాట్లు వేసుకునేందుకు ముందుగా పెంచుకున్న నీడనిచ్చే మొక్కలకు రెండువైపులా రెండు మొక్కలను నాటుకోవాలి. మొక్కలు నాటుకునేందుకు 45 సెంటీమీటర్లు లోతు, వెడల్పు, పొడవు కలిగిన గోతులు తవ్వుకోవాలి. పశువుల గెత్తం, ఎర్రమట్టి సమపాళ్లలో కలుపుకుని ఈ గోతుల్లో నింపుకోవాలి. జూలై- ఆగస్టు మాసాల్లో ఈ గోతుల్లో మిరియాల మొక్కలను నాటుకునేందుకు సిద్ధం చేసుకోవాలి.

### పన్నీయూర్-1 అనుకూలం

గిరిజన ప్రాంతానికి పన్నీయూర్-1 రకం అనుకూలమని ఉద్యాన శాస్త్రవేత్తలు ప్రయోగాత్మకంగా నిరూపించారు. ఎకరాకు 500 కిలోలు పైబడి దిగుబడి వస్తుంది. ఒక గుత్తిలో సుమారు 125 గింజలుంటాయి.

### మిరియాల తోటల సస్యరక్షణ

కాపునిస్తున్న మిరియాల తోటల్లోనూ సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ప్రధానంగా మిరియాల మొక్కల చుట్టూ పెరిగిన కలుపును తొలగించుకోవాలి. అలాగే ఆకుమచ్చ తెగులు, మొదలు కుళ్లు తెగులు నియంత్రించుకునేందుకు బోర్డో మిశ్రమాన్ని పిచికారీ చేసుకోవాలి. అలాగే ట్రైకోడెర్మవిరిడి కలిపిన పశువుల గెత్తం మిశ్రమం మొక్కలకు 2- 3 కిలోలు పెట్టుకోవాలి.

### బోర్డు మిశ్రమం తయారీ విధానం

మిరియాల మొక్కలకు ఒక శాతం బోర్డు మిశ్రమాన్ని పిచికారీ చేసుకోవాలి. కిలో మైలుతుత్తం(కాఫర్ సల్ఫేట్) ఐదులీటర్ల నీటిలోనూ, ఒక కిలో వ్యవసాయ సున్నం మరో ఐదు లీటర్ల నీటిలో కలుపుకోవాలి. సున్నం, మైలుతుత్తం మిశ్రమాలను 90 లీటర్ల నీటిలో కలుపుకుని మిరియాల మొక్కలపై పిచికారీ చేసుకోవాలి. అలాగే మొక్కల మొదళ్లలోనూ పోసుకోవాలి. ఎకరాకు 100 లీటర్ల బోర్డు మిశ్రమం అవసరమవుతుంది.

### ఎరువు తయారీ

ట్రైకోడెర్మా విరిడి, వేపపిండి, పశువుల గెత్తం కలుపుకుని ఎరువును తయారుచేసుకోవాలి. 100 కిలోల పశువుల గెత్తం, 10 కిలో వేపపిండి, ఒక కిలో ట్రైకోడెర్మావిరిడి కలుపుకున్న మిశ్రమానికి నీరు చిలకరించుకోవాలి. పది రోజులపాటు మిశ్రమాన్ని నీడలో పెట్టుకుని నీటిని చిలకరిస్తుండాలి. ఈ విధంగా తయారుచేసుకున్న ఎరువును చిరుజల్లులు పడిన సమయంలో మొక్కల మొదళ్లలో వేసుకోవాలి.

# టీడీపీ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అరెస్ట్



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 28:** టీడీపీ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అరెస్ట్ అయ్యారు. సీఎం జగన్ సభ దగ్గర ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేమంతా సిద్ధం పేరుతో జగన్ రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా ఇవాళ ఆయన నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్నారు.నంద్యాలలో వైసీపీ బహిరంగా సభ ఏర్పాటు చేసింది.ఈ క్రమంలో వైసీపీ సభ దగ్గరకు వెళ్లిన అఖిల ప్రియ సాగునీటి విడుదల కోసం సీఎం జగన్కు వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఆమెతో పాటు టీడీపీ శ్రేణులు సైతం భారీగా తరలివెళ్లారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే అఖిలప్రియను, టీడీపీ శ్రేణులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అఖిలప్రియను పోలీసులు అదులోకి తీసుకోవడంతో కాసేపు అక్కడి ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఇరువర్గాలను సముదాయించారు. వినతిపత్రిం ఇచ్చేందు వస్తే అరెస్ట్ చేయడమేంటని తెలుగు తమ్ముళ్లు పోలీసుల తీరుపై ఫైర్ అవుతున్నారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ.. అపాయిట్మెంట్ కోసం ప్రయత్నిస్తే సీఎంవో స్పందించలేదని తెలిపారు. అందుకే నేరుగా సీఎంను కలిసి వినతి పత్రం ఇద్దామని వచ్చానన్నారు. వినతిపత్రం ఇస్తే శాంతిభద్రతల సమస్య ఎలా అవుతోందని ప్రశ్నించారు.

# అవినాష్ ముందస్తు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా.!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, మార్చి 28**: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు చేయాలని దాఖలన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది.కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరికి బెయిల్ రద్దు చేయాలని కోరే అవకాశం లేదని అవినాష్ తరపు న్యాయవాది వాదించారు. నెల రోజుల క్రితమే ఎన్ఐఏ కేసులో అప్రూవర్ వేసిన పిటిషన్‌ను డివిజన్ బెంచ్ అనుమతించిందని హైకోర్టు పేర్కొంది. అప్రూవర్‌కు అడిగే హక్కు ఉందని డివిజన్ బెంచ్ తీర్పులో స్పష్టంగా ఉందని తెలిపింది. ఈ మేరకు దస్తగిరి పిటిషన్‌ను తిరస్కరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 4కు వాయిదా వేసింది. మరోవైపు భాస్కర్‌రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి బెయిల్ పిటిషన్లపై సీబీఐ కౌంటర్ దాఖలు చేయగా... విచారణను హైకోర్టు ఏప్రిల్ 3కు వాయిదా వేసింది.

# న్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు: ఎస్పీ

**ఆంధ్ర ప్రగతి/చాగలమర్రి, మార్చి 27:** జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపడుతున్నామని ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. చాగలమర్రి టోల్‌ప్లాజా సమీపం లో జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును బుధవారం ఆయన తనిఖీ చేశారు. కడప జిల్లా నుంచి నంద్యాల జిల్లా వైపు వస్తున్న వాహనాలను నిలిపి పోలీసులు తనిఖీ చేయడాన్ని పరిశీలించారు. పోలీసు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో అక్రమ మద్యం, నగదు, గంజాయి తదితర రవాణా కాకుండా చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులను 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. జిల్లాలో ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాలు తనిఖీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్రమ రవాణా అడ్డుకునేం దుకు పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఏదైన అనుమానం వస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సంతోష్, ఆళ్లగడ్డ ట్రైనీ డీఎస్పీ రఘువీర్, రూరల్ సీఐ హనుమంతనాయక్, ఎస్ఐ రమణయ్య, పోలీసులు ఉన్నారు.